జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## నల్లగొండ

## సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

మంగళవారం 20, మే 2025

www.prajajyothinews.com



## ధాన్యం కొనుగోలును
# వేగవంతం చేయాలి

- పారదర్శకంగా ధాన్యం సేకరణ చేపట్టాలి
- కలెక్టర్ వి.హనుమంతరావు





# నియోజకవర్గ అభివృద్ధికి కృషి

- కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి

కోదాడ టౌన్, మే 19 (ప్రజాజ్యోతి): కోదాడ నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో నిరంతరం కృషి చేస్తున్నామని కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా,కోదాడ.నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి...నియోజక వర్గంలో 58 కోట్ల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన...కోదాడ మండలం రెడ్లకుంట గ్రామంలో లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పరిశీలించారు కూచిపూడి నుండి తొగ్గరాయి వరకు 12కోట్ల తో ఆర్ అండ్ బీ రోడ్డు శంకుస్థాపన.. చేసి తొగ్గరాయి నుండి శీతల తండా వరకు 8కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న రోడ్డు శంకుస్థాపన... చేశారు అనంతరం బాలాజీ నగర్ ఎన్నెస్పీ కాలువ నుంచి మండలంలోని నారాయణపురం మీదుగా కోదాడ మండలం బీక్యా తండా వరకు ఉన్న సింగిల్ లేన్ బీటీ రోడ్డును డబుల్ లేన్ గా నిర్మించనున్న రహదారి నిర్మాణానికి సోమవారం ఆమె మండలంలోని నారాయణపురంలో శంకుస్థాపన

# బ్యాంకర్లు కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్గొండ మే 19(ప్రజాజ్యోతి ప్రతినిధి): రాజీవ్ యువ వికాసం పథకం అమలులో నల్గొండ జిల్లాను మంచి స్థానంలో ఉంచేందుకు బ్యాంకర్లు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. ఈ పథకం కింద వచ్చిన దరఖాస్తులను బ్యాంకర్లు సిబిల్ అర్హతను పరిశీలించి తక్షణమే ఎంపీడీవోలకు అందజేయాలని ఆదేశించారు. సోమవారం ఆమె రాజీవ్ యువ వికాస పథకంపై కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా బ్యాంకు కో-ఆర్డినేటర్లతో సమావేశం నిర్వహించారు. ఎల్ డీఎం శ్రామిక్, డిఆర్డిఓ,ఇన్చార్జి ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శేఖర్ రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఖాజా నసీరుద్దీన్, మైనార్టీ సంక్షేమ అధికారి విజయేందర్ రెడ్డి, వివిధ బ్యాంకు కో-ఆర్డినేటర్లు హాజరైన



## భూమిలో కరిగిపోయే సంచులను ప్రోత్సహించాలి

- రమణి ఇండస్ట్రీస్ ఉత్పత్తులు అద్భుతం
- బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ గారేత్ విన్ ఓవెన్

## "ప్రజాజ్యోతి వార్తకు స్పందన"

- రేషన్ కార్డు వద్దని రాసి ఇవ్వాలన్న నిబంధన ఎత్తివేత
- కావాలని కోరిన వారి పేర్లు రేషన్ కార్డు నుంచి తొలగింపు
- కొత్త కార్డుకు ఆన్లైన్ లో దరఖాస్తు పెట్టుకోవాలని తహసిల్దారు సూచన
- రేషన్ కార్డు సైట్ ఓపెన్ కావడం లేదంటున్న ప్రజలు
- ప్రజాపాలన లో దరఖాస్తులు పెట్టాము మళ్లీ దరఖాస్తులు ఎందుకంటున్న ప్రజలు



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టిబి పరీక్షలు



**భూదాన్ పోచంపల్లి, మే 19 (ప్రజాజ్యోతి)** మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం రోజున సివై టిబి స్కిన్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీబీ చికిత్స తీసుకుంటున్న పేషెంట్స్ కుటుంభ సభ్యులకు పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్ష వల్ల త్వరిత గతిన టీబీ ని నిర్ధారణ చేసి వెంటనే టీబీ చికిత్స ప్రారంభించి, టీబీని ఎక్కువ మందికి సోకకుండా కాపాడవచ్చు అని డాక్టర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ డివిజన్ ఉప జిల్లా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ యశోద జిల్లా టీబీ మరియు లెప్రసీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సాయి శోభా మండల వైద్యాధికారిని డాక్టర్ శ్రీవాణి హెల్త్ ఎడ్యుకేటర్ వసంత టీబీ సూపర్ వైజార్ శ్రీనివాస్ రెడ్డి టీబీ నోడల్ పర్సన్ ఎంఎ బేగ్ టీబీ ల్యాబ్ సూపర్ వైజార్ అశ్విని హెల్త్ సూపర్ వైజార్ శ్రీనివాస్ ఆరోగ్య కార్యకర్తలు లక్ష్మణ్ బాబు జానకి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.


## చదువుతో పాటు అన్నిరంగాల్లో ముందుండాలి

**- జిల్లా విద్యాశాఖాధికారి సత్యనారాయణ**




**భూదాన్ పోచంపల్లి, మే 19 (ప్రజాజ్యోతి)**విద్యార్థులు చదువుతో పాటు అన్నిరంగాల్లో ముందుండాలని జిల్లా విద్యాశాఖాధికారి సత్యనారాయణ అన్నారు. మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో నిర్వహించిన సమ్మర్ క్యాంప్ ముగింపు కార్యక్రమనికి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ ఈ సమ్మర్ క్యాంప్ లో విద్యార్థులు నేర్చుకున్న విషయాలను మర్చిపోకుండా ప్రాక్టీస్ చేయాలని విజ్ఞానాన్ని వినోదాన్ని పెంపొందించుసుకోవాలని అన్నారు. ఈ క్యాంప్ లో లలిత కళలు, సంగీతం, నృత్యం, చిత్రలేఖనం,కంప్యూటర్ నైపుణ్యాలు (ప్రాథమిక కోడింగ్)వి ద్యాపరమైన సుసంపన్నత (స్పోకెన్ ఇంగ్లీష్, స్పీడ్ మ్యాథ్) శారీరక అభివృద్ధి (యోగా, క్రీడలు/ఆటలు)మొత్తం 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జెండర్ ఈక్విటీ కోఆర్డినేటర్ సిహెచ్ రాధ క్యాంప్ కోఆర్డినేటర్ ఇందిర అసిస్టెంట్ క్యాంప్ కోఆర్డినేటర్ కల్పన తదితరులు పాల్గొన్నారు.

## చింతపల్లి నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎం. రామ్మూర్తి



**చింతపల్లి మే 19 (ప్రజాజ్యోతి)** చింతపల్లి మండల నూతన ఎస్సైగా సోమవారం ఏం.రామ్మూర్తి బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఇంతకు ముందు కొండమల్లేపల్లి మండల ఎస్సైగా విధులు నిర్వహించారు. చింతపల్లి ఎస్సైగా ఉన్న బి.యాదయ్య బదిలీపై హైదరాబాద్ వెళ్లారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై రామ్మూర్తి మాట్లాడుతూ చింతపల్లి మండలంలోని ప్రజలందరికీ అందుబాటులో ఉంటు పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదులను బాధితులకు న్యాయం జరిగే విధంగా చూస్తామన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చే వారి సమస్యలు పరిష్కరిస్తూ,, శాంతిభద్రతకు విఘాతం కలగకుండా కృషి చేస్తానన్నారు. శాంతి భద్రతకు విఘాతం కలిగించిన వారిపై చట్టరీత్య చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అదేవిధంగా మండల ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

## నాంపల్లి లో ఎస్సీ బాలికల హాస్టల్ పునః ప్రారంభించాలని కలెక్టర్ కి వినతి

**నాంపల్లి,మే,19(ప్రజాజ్యోతి):**మండలంలోని షెడ్యూల్ కులముల అభివృద్ధి సాంఘిక సంక్షేమ ఎస్సి బాలికల వసతి గృహమును పునః ప్రారంభించాలని సోమవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కి, జాతీయ అంబేద్కర్ యువ కేంద్రం అధ్యక్షులు గాలెంక గురుపాదం వినతిపత్రం సమర్పించారు. వసతి గృహము ప్రారంభం అయితే సుమారుగా 100 నుండి 150 మంది విద్యార్థులకు వసతి ఏర్పడి, బాలికలు చదువుకోవడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. నాంపల్లి తహశీల్దార్ గూగులోత్ దేవా సింగ్ హాస్టల్ ను పరిశీలించి, చండూరు ఆర్డీవో శ్రీమతి శ్రీదేవి కి నివేదిక సమర్పించినట్టు కలెక్టర్ కి వెల్లడించారు. నాంపల్లిలో బాలికల వసతి గృహం ద్వారా గత 40 సంవత్సరములకు పైగా వేలాది మంది బాలికలు చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి జీవితంలో స్థిరపడ్డారని తెలిపారు. హాస్టల్ వార్డెన్ పోస్టుల ఖాళీల వల్ల ఒక్కో హాస్టల్ వార్డెన్ కు 4 నుండి 5 వసతి గృహముల అదనపు బాధ్యతలు అప్పగించడం వలన వార్డెన్ లకు పని భారం పెరగడంతో నాంపల్లి ఎస్సీ బాలికల వసతి గృహంలో పిల్లలు లేరని పై అధికారులకు కారణం చూపించి, తాత్కాలికంగా హాస్టల్ మూసివేసినట్లు కలెక్టర్కు తెలిపారు. ప్రస్తుతం తెలంగాణ ప్రజా ప్రభుత్వం వసతి గృహలకు హాస్టల్ వార్డెన్ పోస్టులను భర్తీ చేయడం జరిగింది. వసతి గృహానికి సొంత భవనం కలదు. 2025 -2026 విద్యా సంవత్సరానికి గాను ఎస్సీ బాలికల వసతి



గృహమును పునః ప్రారంభించాలని ఈ సందర్భంగా కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె హెచ్ 143 మండల అధ్యక్షులు గడ్డం వెంకటేశ్వర్లు ఉన్నారు.

## స్లాట్ బుక్ చేసి రిజిస్ట్రేషన్ చేయకుండా నిరాకరించిన డిప్యూటీ తాశీల్దార్ వెంకటేశ్వర్ రెడ్డి పై కలెక్టర్ కు ఫిర్యాదు



**రాజాపేట ,మే 19 (ప్రజా జ్యోతి)**రాజపేట మండలంలోని నర్సాపూర్ గ్రామానికి చెందిన మెదినిపూరం మహేశ్వరి సోమవారం రోజున కలెక్టర్ గ్రీవెన్స్ లో రాజాపేట డిప్యూటీ తాశీల్దార్ వెంకటేశ్వర్ రెడ్డి పై ఫిర్యాదు చేశారు. గతంలో ఆమె అత్త మెదినిపూరం లక్ష్మి, 15/6/1974 లో కాసుల అన్నపూర్ణమ్మ నుండి కొనుగోలు చేసిన నర్సాపూర్ రెవిన్యూ పరిధిలో నేటి సర్వే నంబర్. 11/ఎ, లో 2 ఎకరాలు, సర్వే నంబర్. 16/అ. లో 1-8 గుంటలు , సర్వే నంబర్. 17/అ. లో , ఎకరాలు 3-150 . మొత్తం. 6-2250 కొనుగోలు చెసిందని. తన భర్త మెదినిపూరం రంగయ్య,మరియు తన బావ మెదినిపూరం సత్యనారాయణ లు మరణించడంతో .కోడండ్లైన మెదినిపూరం లావణ్య, మెదినిపూరం మహేశ్వరి. లకు అట్టి భూమిని విరికి విలునామ వ్రాసి ఇచ్చింది. లక్ష్మి మరణించిన అనంతరం ఇట్టి భూమి ని మా పేరుల మీద పౌతి మార్పిడికై దరఖాస్తు చేయడంతో డిప్యూటీ తహసిల్దార్ వెంకటేశ్వర్ రెడ్డి మా యొక్క ఆడపడుచుల స్టేట్మెంట్ రికార్డ్ చేసుకున్న అనంతరం ఎలాంటి అభ్యంతరం లేదని మా పేర్ల మీద పౌతి మార్పిడి చేసినారు, మాకు పాసుబుక్కులు కూడా వచ్చినవి ,రైతుబంధు కూడా వస్తున్నవి ,నేను రాజాపేట మండల కేంద్రంలో వుంటూ మా కొడుకు బిడ్డలను చదివిపించుకుంటున్నాను ,కొన్ని అనివార్య కారణాలతో ఆర్థిక ఇబ్బందుల వల్ల వేరే వారికి రెండు ఎకరాల భూమి విక్రయించనీకి స్లాట్ బుక్ చేసినాను మా బావ కుమారుడైన మెదినిపూరం మహేష్ గొడవ పెట్టుకొని, అట్టి స్లాట్ రద్దు చేయించడంతో అట్టి భూమిని మహేష్ కి అగ్రిమెంట్ చెసి. తేదీ. 21/03/2025 రోజున మహేష్ పేరు మీద స్లాట్ బుక్ చేసినను. రాజాపేట తహసిల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయమని వెళ్ళితే డిప్యూటీ తహసిల్దార్ వెంకటేశ్వర రెడ్డి రిజిస్ట్రేషన్ చేయను ఈ భూమిపై మీ ఆడపడుచులు ఫిర్యాదు చేశారు అని నిరాకరించాడు . మా బావ కుమారుడైన మహేష్ నాకు డబ్బులు అన్న ఇవ్వు , లేదంటే భూమి రిజిస్ట్రేషన్ చేయమని ఇబ్బందులు పెట్టడంతో,దీనికి కారణం డిప్యూటీ తాసిల్దార్ వెంకటేశ్వర్ రెడ్డి, మహేష్ లు కావున మీరు మయందు దయతలచి రిజిస్ట్రేషన్ అమలుచేసి, నిరాకరించిన అధికారి పై చట్ట పరమైన చర్య తీసుకొని న్యాయం చేయగలరని కోరుతు జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు.

## టాయోటా కార్ షోరూం ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 19(ప్రజాజ్యోతి):**అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉండే విధంగా టాయోట కార్ల కంపెనీ సేవలను అందించాలని జిల్లా ఎస్పీ కె. నరసింహ అన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన టాయోట కార్ల షోరూం ను సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. అన్ని రకాల టాయోటా కంపెనీ కార్లు మధ్యతరగతి ప్రజలకు సరసమైన ధరలకు అందుబాటులో ఉండే విధంగా వాయిదా పద్ధతిలో ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. తెలంగాణలో 11వ బ్రాంచిని ఏర్పాటు చేయడం హర్షణీయమని తెలిపారు. వాహన యజమానులు ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ రాజశేఖర్,ఎస్సై ఆంజనేయులు,జిల్లా కాంగ్రెస్ కార్యనిర్వహక అధ్యక్షుడు దామిడి రమేష్ రెడ్డి,టాయోట కంపెనీ సిబ్బంది,వివిధ ఫైనాన్స్ కంపెనీల ప్రతినిధులు,వాహన వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**చండూర్ మే 19 (ప్రజా జ్యోతి):** సోమవారం శాసనసభ్యలు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మున్సిపాలిటీ అధ్యక్షులు అనంత చంద్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 5 మంది లబ్దిదారులకు 2,01,500 వచ్చిన చెక్కులను ఈరోజు లబ్దిరులకు గెస్ట్ హౌస్ దగ్గర అ%శీ%దించడం జరిగింది. చండూరు మున్సిపాలిటీలోని లబ్ధిదారులకు పాలకూరి దివ్య 15,500/- మర్రి రామస్వామి16,000/- కే శోభా భర్త వెంకన్న 50,000 /- నెల్లూరు శ్రీనివాసులు 60,000 /- చిలుకూరు మల్లేష్ 60,000/- చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, మాజీ సర్పంచ్లు కోడి గిరిబాబు, నల్లగంటి మల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మంచుకొండ సంజయ్ , సంకోజు బ్రాహ్మం, ముజ్జు, భూతరాజు వేణు, గండూరి జనార్ధన్, బీనపల్లీ శేఖర్, పున్న దర్మేందర్ , కల్లెట్ల మారయ్య, గజ్జెల కృష్ణారెడ్డి, ఖలీల్, జూలూరు వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి



## - పారదర్శకంగా ధాన్యం సేకరణ చేపట్టాలి
## - కలెక్టర్ వి.హనుమంతరావు

**చౌటుప్పల్, మే 19 ( ప్రజా జ్యోతి )** ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ వి. హనుమంతరావు అధికారులను ఆదేశించారు. సోమవారం చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ అవర్ణంలో, నేలపట్ల లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రలను అయన సందర్శించారు. పీఏసీఎస్ ఛైర్మన్ చింతల దామోదర్ రెడ్డి తో మాట్లాడి ఎగుమతుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా పారదర్శకంగా ధాన్యం సేకరణ చేపట్టాలన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో ఆర్డీఓ శేఖర్ రెడ్డి, ఎంఆర్ఓ హరికృష్ణ, ఏఈఓ శంకరయ్య, పీఏసీఎస్ కార్యదర్శి రమేష్ రైతులు పాల్గొన్నారు.

# డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల ఏకగ్రీవ ఎన్నిక

## -పట్టణ అధ్యక్షుడిగా ఇందిరాల నరేష్
## ప్రధాన కార్యదర్శిగా మీసాల వీరబాబు



**హుజూర్ నగర్, మే 19 (ప్రజా జ్యోతి):** డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. సోమవారం పట్టణంలోని అమరవీరుల భవనం నందు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) 18వ పట్టణ మహాసభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బోయిళ్ళ నవీన్ పాల్గొని మాట్లాడుతూ విద్య, వైద్యం స్థానికంగా ఉన్న ప్రైవేట్ హాస్పటల్ నందు రక్త పరీక్షలు, ఓపి లు, పేరట అధిక ఫీజులు వసూలు చేస్తూ, అలాగే ప్రైవేట్ పాఠశాలలో అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నారన్న అంశంపై ఫిర్యాదులు అందుతున్నాయని, అందుకే డివైఎఫ్ఐ యువజన సంఘం తీర్మానం చేస్తూ ప్రభుత్వ నిబంధనలకు ఎవరైనా వ్యతిరేకంగా అధిక పీజులు వసూలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా పోరాటం చెయ్యాలన్నారు. అలాగే ప్రతి పాఠశాల ఎదుట క్లాస్ వైస్ గా ఫీజు సంబంధించిన డిస్ ప్లే బోర్డును ఏర్పాటుచేయాలని, అర్హత కలిగిన ఉపాధ్యాయుల క్వాలిఫికేషన్ డిస్ప్లే చేయాలి. ప్రతి పాఠశాలలో ప్లేగ్రౌండ్ ఉండాలి, నోట్ బుక్స్ అమ్మకూడదు, స్కూల్ బస్సులు కూడా ఫిట్నెస్ కలిగి ఉండాలి. పాఠశాల యందు ప్రమాదాలు జరగకుండా సేఫ్టీ పాటించాలని అన్నారు. అనంతరం నూతన పట్టణ కమిటీని 15 మందితో ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడిగా ఇందిరాల నరేష్, ప్రధాన కార్యదర్శి మీసాల వీరబాబు, ఉపాధ్యక్షులు రామాల అనిల్, సహాయ కార్యదర్శి గొబ్బి అబ్రహం, కోశాధికారి నక్కెనబోయిన శంకర్, మాజీ డివిజన్ అధ్యక్షుడు పల్లె వెంకట్ రెడ్డి , రైతు సంఘం నాయకులు దుగ్గి.బ్రహ్మం, సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను, రైతు సంఘం నాయకులు రేపాకుల మురళి, పట్టణ కమిటీ మెంబర్స్ పాలపాటి నరసింహారావు, ఇందిరాల శివ, ఇందిరాల ప్రేమ్ కుమార్, గూడెపు వీరేష్, నర్సింగ్ వంశీ, దుగ్గి రేణుక, తురక వినయ్, ఉపతల రాము, ఇంటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# వరి విత్తన తయారీ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీ

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు
## సీఐ చరమంద రాజు



**గరిడేపల్లి,మే 19(ప్రజా జ్యోతి):** నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని హుజూర్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమంద రాజు హెచ్చరించారు. సోమవారం గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామంలోని వరి విత్తన తయారీ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానాకాలపు సాగు సీజన్ ప్రారంభానికి ముందు నుంచే ముందస్తు జాగ్రత్త చర్యలుగా విత్తన కేంద్రాలను తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు నకిలీ విత్తనాలు విక్రయించినట్లయితే చర్యలు తప్పవని, అలాంటి కంపెనీలపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. విత్తన తయారీలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే, చర్యలు తప్పవని హెచ్చరించారు. విత్తన తయారీదారులు రైతుల భవిష్యత్తుతో ఆడుకుంటే సహించేది లేదన్నారు. త్వరలో మరింత విస్తృతంగా తనిఖీలు చేపట్టబోతున్నామని, ప్రతి విత్తన కేంద్రాన్ని తనిఖీ చేస్తామని తెలిపారు ప్రతి వరి విత్తన రకంపై వ్యవసాయ అధికారుల సర్టిఫికేషన్ లేకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. విత్తన స్టాక్ లు, లాట్ లు, స్టాకు రిజిస్టర్లు, లైసెన్స్ లు తదితర వాటిని పరిశీలించారు. రైతులు నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వ యంత్రాంగం ముందస్తు చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. ఈ తనిఖీలలో గరిడేపల్లి వ్యవసాయ అధికారి ప్రీతమ్ కుమార్, ఎస్సై చలికంటి నరేష్, శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# చిన్నారి వైద్యానికి ఆర్థిక సాయం



**భూదాన్ పోచంపల్లి, మే 19 (ప్రజాజ్యోతి)** పట్టణ కేంద్రానికి చెందిన చేరాల హిందూజా ఇటీవల కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో వెంటిలేటర్ పై చికిత్స పొందుతుంది. ఆర్థిక స్తోమత లేక అల్లాడిపోతున్నా హిందూజా కుటుంబానికి సోమవారం రోజున పోచంపల్లి లోని ఎస్ ఎస్ వాట్సాప్ గ్రూప్ ద్వారా సేకరించిన 66,570 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎం. ఏ షరీఫ్, వంగూరి క్రాంతికుమార్, చేరాల లింగస్వామి, వేముల సుమన్ గౌడ్, చేరాల కిరణ్ చేరాల విక్రమ్ పాల్గొన్నారు.

# చండూరులో డిజిటల్ మీడియా నూతన కమిటీ ఎన్నిక



**చండూరు మే 19 (ప్రజాజ్యోతి)** చండూరు డిజిటల్ మీడియా అసోసియేషన్ (సిడిఎంఏ) నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా నియామకం చేశారు. గౌరవ అధ్యక్షుడిగా రాపోలు ప్రభాకర్ , అధ్యక్షుడిగా మోగుదాల శేఖర్, ఉపాధ్యక్షులుగా అబ్బన బోయిన రవి, సంకబుడ్డి శంకర్నాథ్, ప్రధాన కార్యదర్శిగా అన్నేపర్తి మల్లేష్, సహాయ కార్యదర్శులుగా ఇరిగి సుధాకర్, గంజి రాము , కోశాధికారిగా కల్లెట్ల శంకర్, మరి కొంతమందిని సభ్యులుగా నియామకం చేశారు.

# టి యు డబ్ల్యు జె(హెచ్-143) మండల అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక



**చండూరు మే 19 (ప్రజాజ్యోతి)** చండూరు : టి యు డబ్ల్యు జే(హెచ్-143) సంఘం చండూరు మండల నూతన అధ్యక్షునిగా బోయపల్లి రమేష్ (దిశ) ప్రధాన కార్యదర్శి గా ఆడెపు పరమేష్ (మహా న్యూస్ ) ఉపాధ్యక్షునిగా చినపాక శ్రీను (రాజ్ న్యూస్ ) లను సంఘం సభ్యులు సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనియన్ ఆదేశాల మేరకు జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డు సతీష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జర్నలిస్టులు తండు సాగర్ గౌడ్ (క్రైం మిర్రర్), వరికుప్పల సురేష్(నమస్తే తెలంగాణ), కురుపాటి శ్రవణ్ కుమార్(10 టీవీ), పిట్టల రాంబాబు(టి న్యూస్), కొత్త గంగాధర్(6 టీవీ), వి భగవంతం (బి ఆర్ కే న్యూస్), వెంకన్న(99 టివి), అబ్బనబోయిన రవి (ప్రజా జ్యోతి),గంజి రాము(తారక), ఇరిగి సుధాకర్(ప్రజా ప్రతిభ),సంకబుడ్డి శంకర్( సత్యనిష్ట), అన్నపర్తి మల్లేష్( మనం), మొగుదాల శేఖర్(మెట్రో 6 ), కల్లెట్ల శంకర్( ప్రజాసాక్షి) తదితరులు పాల్గొన్నారు.

# జాజిరెడ్డిగూడెం సీసీజీ సస్పెండ్

## - వివోఏ, కమిటీ సభ్యులను విధుల నుంచి తొలగింపు
## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**తుంగతుర్తి, మే 19,(ప్రజా జ్యోతి):** జాజి రెడ్డి గూడెం మండలం తిమ్మాపురం - 1 వ గ్రామ సమాఖ్య లోని వి ఓ ఏ చంద్రకళ, కమిటీ సభ్యులు శైలజ, పద్మ, హైమవతి, లింగమ్మ. తిమ్మాపురం గ్రామంలోని ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వహణ సక్రమంగా నిర్వహించకుండా, వి ఓ ఏ చంద్రకళ రాసిన ట్రక్ షీట్ లో కొట్టి వేతలు, కొనుగోలు పత్రం లో తప్పులు , ట్యాబ్ ఎంట్రీ కూడా ఇతరులు చేస్తున్నట్లు దృష్టిలోకి రావడం తో, పంపించిన ధాన్యం లో తూకంలో తేడాలు, ఉండటంతో సంబధిత సి సి జి. నగేష్ ను సస్పెండ్ చేస్తూ, వి ఓ ఏ ను మరియు కమిటీ సభ్యులు మొత్తాన్ని తొలగిస్తూన్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ ఒక ప్రకటనలో తెలిపారు.

## మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజ్ వృధాగా నీరు





**చండూర్ మే 19 (ప్రజా జ్యోతి):** చండూరు మున్సిపల్ పరిధిలో ని హైదరాబాదు కు వెళ్లే ప్రధాన రహదారి మీద మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజ్ అవడంతో నీలు వృధాగా పోతున్నాయి. రోడ్డు వెడల్పులో భాగంగా ఈ పైప్ లైన్ పై సీసీ రోడ్డు వేశారు. అయినను సీ సీ రోడ్డు జాయింట్ల నుండి నీరు తన్నుకొని బయటకి వెళ్లి పారుతున్నాయి. గత నాలుగు రోజులుగా నీరు రోడ్డు మీద గా వృధాగా వెళుతున్న అధికారులు అటువైపు కూడా చూడటం లేదని స్థానికులు చెబుతున్నారు. మండలంలోని త్రాగునీటిపై అధికారులు దృష్టి పెట్టడంలో కరువయ్యారని స్థానికులు చెబుతున్నారు. అలాగే గత నాలుగు రోజుల క్రితం ఎస్బిఐ బ్యాంక్ ఎదుట లీకేజ్ ఉన్న విషయం అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది కానీ దాన్ని పట్టించుకునే నాధుడు లేడు.

## సుందరయ్య ఆశయాలను సాధిద్దాం

### -సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీనివాసచారి



**సంస్థాన్ నారాయణపురం, మే 19, (ప్రజా జ్యోతి) :** దిగవంగత సిపిఎం నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను సాధిద్దామని సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు శ్రీనివాసాచారి అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో సోమవారం పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస చారి మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య జీవితమంతా పేద ప్రజల కోసమే పోరాడారు అన్నారు. పేదల హక్కుల కోసం భూస్వాములు పెట్టబడుదారులపై పోరాటం చేశాడన్నారు. సమ సమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరూ కలిసి రావాలని కోరారు. ఆయన కలలుగన్న సమయాన్ని నిర్మించడానికి సిపిఎం కార్యకర్తలు ముందు ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి యాదిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యురాలు మల్లేపల్లి లలిత, నాయకులు దొంతగాని పెద్దలు, చింతకాయల నరసింహ, పిట్ట రాములు, చాడ నరసింహ, రాచకొండ కృష్ణ, శివశక్తి లాలయ్య, కుకుడాల మంగమ్మ, కే మల్లేష్, లాలయ్య, అంజయ్య, మల్లారెడ్డి, జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొండమల్లేపల్లి నూతన ఎస్సైగా రమేష్ బాధ్యతలు

**కొండమల్లేపల్లి, మే 19, (ప్రజాజ్యోతి):** మల్లేపల్లి నూతన ఎస్సైగా అజ్మీర రమేశ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు . అంతకు ముందు ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్సై ముత్యల రామ్మూర్తి చింతపల్లి బది పై వెళ్లారు . నూతన ఎస్సై అజ్మీర రమేశ్ దేవరకొండ పట్టణ ంలో ఎస్సైగా విధులు నిర్వహిస్తూ బదిలీపై కొండమ ల్లేపల్లికి వచ్చారు. నూతనంగా వచ్చిన ఎస్సై రమేష్ నాయక్ కు పోలీస్ స్టేషన్ సిబ్బంది స్వాగతం పలికారు .



# భూమిలో కరిగిపోయే సంచులను ప్రోత్సహించాలి

### -రమణి ఇండస్ట్రీస్ ఉత్పత్తులు అద్భుతం

### -బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ గారేత్ విన్ ఓవెన్



**చౌటుప్పల్, మే 19 ( ప్రజా జ్యోతి )** పర్యావరణాన్ని రక్షించేందుకు రమణి ఇండస్ట్రీస్ లో ఉత్పత్తి చేస్తున్న భూమిలో కరిగిపోయే సంచుల తయారీ ప్రశంసనీయమని బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ గారేత్ విన్ ఓవెన్ అన్నారు. ఒకసారి వాడి పడవేసే ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా మట్టిలో కరిగిపోయే సంచులను ప్రోత్సహించాల్సిన బాధ్యత అందరి పైన ఉందని తెలిపారు. దండు మల్కాపురం హరిత పారిశ్రామిక పార్కులోని రమణి బయో కాంపోస్టికా పరిశ్రమను ఆయన సోమవారం సందర్శించారు. డి ఆర్ డి ఓ శాస్త్రవేత్తలు అందించిన సాంకేతిక సహకారంతో రమణి, డాక్టర్ ప్రసాదులు నెలకొల్పిన రమణి ఇండస్ట్రీస్ లో బయో డి గ్రేడబుల్ సంచులను తయారు చేసే ప్రక్రియను ఆయన పరిశీలించారు. మొక్కజొన్న పొట్టుతో తయారయ్యే గ్రాన్యూల్స్ ను ఉపయోగించి వివిధ రకాల క్యారీ బ్యాగులను, రైతులు ఉపయోగించే మల్చింగ్ షీట్లను తయారు చేసే యంత్రాలను, వాటి నుంచి తయారుచేసిన సంచులను, ఆ సంచులపై సంస్థల పేర్లను ముద్రించే పద్ధతిని ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. వ్యాపారం కోసం కాకుండా సమాజానికి పర్యావరణానికి తమ వంతుగా కృషి చేయాలని సంకల్పంతో ఈ పరిశ్రమను స్థాపించామని రమణి డాక్టర్ ప్రసాదులు బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ కు వివరించారు. ఈ సందర్భంగా బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ గారేత్ విన్ ఓవెన్ మాట్లాడుతూ..రమణి ఇండస్ట్రీస్ లో తయారవుతున్న బయో డీ గ్రేడబుల్ సంచులను ప్రోత్సహించాల్సిన, ఎగుమతి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను విరివిగా వాడుకుని పడవేస్తే అవి భూమిలో కరగడానికి వందల సంవత్సరాలు పడుతుందని పర్యావరణానికి ఎంతో నష్టం జరుగుతుందని వివరించారు. వాటికి ప్రత్యామ్నాయంగా కొన్ని రోజుల్లోనే భూమిలో కరిగిపోయే ఇలాంటి బయో డి గ్రేడబుల్ బ్యాగులు ఉత్పత్తి, వినియోగం జరగాలన్నారు. సామాజిక సేవా దృక్పథంతో బయోడిగ్రేడబుల్ బ్యాగుల తయారీ పరిశ్రమను నెలకొల్పిన రమణి డాక్టర్ ప్రసాద్ లను ఆయన అభినందించారు. వీటి మార్కెటింగ్ కు ఎగుమతులకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. టిఫ్ కార్యాలయానికి వెళ్లి హరిత పారిశ్రామిక పార్కు విశేషాలను తెలుసుకున్నారు. టిఫ్ మేనేజర్ శ్రీకాంత్ హరిత పారిశ్రామిక పార్కు ప్రగతిని వివరించారు.



# నియోజకవర్గ అభివృద్ధికి కృషి

### -కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి



**కోదాడ టౌన్, మే 19 (ప్రజాజ్యోతి):** కోదాడ నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో నిరంతరం కృషి చేస్తున్నామని కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా,కోదాడ.నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి...నియోజకవర్గంలో 58 కోట్ల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన...కోదాడ మండలం రెడ్లకుంట గ్రామంలో లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పరిశీలించారు కూచిపూడి నుండి తోగార్రాయి వరకు 12కోట్ల తో ఆర్ అండ్ బీ రోడ్డు శంకుస్థాపన.. చేసి తోగార్రాయి నుండి శీతల తండా వరకు 8కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న రోడ్డు శంకుస్థాపన... చేశారు అనంతరం బాలాజీ నగర్ ఎన్నెస్పీ కాలువ నుంచి మండలంలోని నారాయణపురం మీదుగా కోదాడ మండలం బీక్యా తండా వరకు ఉన్న సింగిల్ లేన్ బీటీ రోడ్డును డబుల్ లేన్ గా నిర్మించనున్న రహదారి నిర్మాణానికి సోమవారం ఆమె మండలంలోని నారాయణపురంలో శంకుస్థాపన చేశారు. రూ. 20.40 కోట్లు వెచ్చించి నిర్మించనున్న ఈ రహదారి వల్ల జానకి నగర్, దూదియా తండా శీత్లా తండా, నారాయణపురం తదితర గ్రామాల ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని ఎమ్మెల్యే తెలిపారు. నారాయణపురం చెరువుకు ఫీడర్ ఛానల్ ఏర్పాటు చేయాలని, రోడ్డు వెడల్పుతో నివాస గృహాలు దెబ్బ తినే ప్రమాదమున్నందున గ్రామంలో రోడ్డు వెడల్పు తగ్గించాలని స్థానికులు కొందరు అమెకు వినతిపత్రాలు అందించారు. పరిశీలిస్తానని ఎమ్మెల్యే పద్మావతి వారితో అన్నారు. కోదాడ మండలం, రెడ్ల కుంట సమీపంలో రూ 38.31 కోట్లతో నిర్మాణం చేస్తున్న రెడ్ల కుంట ఎత్తిపోతల పథకం పనులపై సంబంధిత అధికారులు , కాంట్రాక్టర్ , రైతులతో సమీక్షా సమావేశం నిర్వహించిన సెప్టెంబర్ నాటికి రెడ్ల కుంట ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి వినియోగం లోకి తీసుకు రావాలని అధికారులను %డ% సంబంధిత కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ ఎత్తిపోతల పథకం ద్వార సుమారు 4460 ఎకరాలకు సాగునీరు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీత వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండా ప్రభాకర్, గ్రామ శాఖ కార్యదర్శి పదిర వీరబాబు, కోదాడ ఏఎంసీ డైరెక్టర్ తమ్మనబోయిన వీరబాబు, మాజీ ఎంపీపీ బొలిశెట్టి నాగేంద్రబాబు, డీసీసీబీ డైరెక్టర్ కొండా సైదయ్య, మాజీ సర్పంచ్ మండవ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.







# “ప్రజాజ్యోతి వార్తకు స్పందన“

**- రేషన్ కార్డు వద్దని రాసి ఇవ్వాలన్న నిబంధన ఎత్తివేత**

**- కావాలని కోరిన వారి పేర్లు రేషన్ కార్డు నుంచి తొలగింపు**

**- కొత్త కార్డుకు ఆన్లైన్ లో దరఖాస్తు పెట్టుకోవాలని తహసిల్దారు సూచన**

**- రేషన్ కార్డు సైట్ ఓపెన్ కావడం లేదంటున్న ప్రజలు**

**- ప్రజాపాలన లో దరఖాస్తులు పెట్టాము మళ్లీ దరఖాస్తులు ఎందుకంటున్న ప్రజలు**




**సంస్థాన్ నారాయణపురం, మే 19, (ప్రజాజ్యోతి) :** “రేషన్ కార్డు వద్దని రాసివ్వండి” అంటూ ప్రజాజ్యోతి పత్రికలో ఆదివారం నాడు వచ్చిన వార్తకు సంస్థాన్ నారాయణపూర్ మండలం తాసిల్దార్ శ్రీనివాసరెడ్డి స్పందించారు. సోమవారం నుంచి పాత రేషన్ కార్డు లో నుంచి పెళ్లైన వారి పేర్లను తొలగించాలని కోరిన వారందరి పేర్లు ఎటువంటి నిబంధనలు లేకుండానే తొలగింపు ప్రక్రియ చేపట్టాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు. తాహసిల్దారు సూచన మేరకు కార్యాలయానికి వెళ్లిన వారి పేర్లను ఎటువంటి నిబంధనలు లేకుండానే తొలగింపు ప్రక్రియ నిర్వహించారు. అలాగే కొత్త రేషన్ కార్డు కోసం గతంలో దరఖాస్తు చేసినా మళ్లీ మీ సేవలో దరఖాస్తు పెట్టాలని సూచించారు. కానీ మీ సేవలో సోమవారం ఈ సైట్ ఓ పెన్ కాలేదని లబ్ధిదారులు వాపోతున్నారు. ప్రజాపాలన లో తాము దరఖాస్తు చేశామని మళ్లీ దరఖాస్తు ఎందుకని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. తాము గతంలో ఇచ్చిన దరఖాస్తు ప్రకారమే కొత్త కార్డులు మంజూరు చేయాలని కోరుతున్నారు.

# ఆయిల్ ఫామ్ తోటల సాగు పై రైతులకు అవగాహన సదస్సు



**అనంతగిరి, మే 19 (ప్రజా జ్యోతి)** ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పామ్ ఆయిల్ తోటల పెంపకాన్ని నీటి వసతి ఉన్న రైతులు సాగు చేసి ఆదాయం పొందాలని కోదాడ డివిజన్ పామ్ ఆయిల్ అధికారి వెంకటేష్ సూచించారు. సోమవారం అనంతగిరి మండల పరిధిలోని శాంతినగర్ గ్రామంలో పామాయిల్ రైతులకు ఆయిల్ ఫామ్ సాగు పైన అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలోని రైతులు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రాయితీలను సద్వినియోగం చేసుకొని ఆయిల్ ఫామ్ తోటలను సాగు చేసి అధిక ఆదాయం పొందాలని వారు కోరారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా ఆయిల్ ఫామ్ సాగు పైన ప్రత్యేక దృష్టి సారించారని ఈ పంటలు సాగు చేసినట్లయితే రైతులకు మేలు జరుగుతుందని ఈ సందర్భంగా వారు అన్నారు. పతాంజలి ఆయిల్ ఫామ్ కంపెనీ సీనియర్ ఆఫీసర్ వెంకటేష్ మరియు మట్టపల్లి నరేష్ టెక్నికల్ అసిస్టెంట్ ఆయిల్ ఫామ్ పంటలు వేసినట్లయితే తక్కువ కూలి ఖర్చులు,కోతుల బెడత లేదని,మార్కెటింగ్ సౌకర్యం ఉందని వారు అన్నారు. ఆసక్తి ఉన్న రైతులు తమని సంప్రదించాలని ఈ సందర్భంగా వారు కోరారు. నేడు పామాయిల్ ధర ఇరవై వేల ఒక వంద రూపాయలు,ఒక ఎకరానికి పెట్టుబడి సగటున 10 టన్నుల కు రూ. 40,000 ఖర్చులు పోగా ఒక లక్ష అరవై వేల రూపాయలు సంవత్సరానికి ఒక ఎకరానికి నికర ఆదాయం వస్తుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. కావున అన్ని పంటల మీద పామాయిల్ ది బెస్ట్ క్రాఫ్ కాబట్టి అందరూ సాగు చేయాలని వారు కోరారు. పామాయిల్ సాగు తోటలో అంతర పంటలు వేయాలని వెంకటేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బద్దం కృష్ణారెడ్డి,రైతులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకం అమలులో మంచి స్థానంలో ఉంచేందుకు బ్యాంకర్లు కృషి చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్గొండ మే 19(ప్రజాజ్యోతి ప్రతినిధి):** రాజీవ్ యువ వికాసం పథకం అమలులో నల్గొండ జిల్లాను మంచి స్థానంలో ఉంచేందుకు బ్యాంకర్లు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. ఈ పథకం కింద వచ్చిన దరఖాస్తులను బ్యాంకర్లు సిబిల్ అర్హతను పరిశీలించి తక్షణమే ఎంపీడీవోలకు అందజేయాలని ఆదేశించారు. సోమవారం ఆమె రాజీవ్ యువ వికాస పథకంపై కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా బ్యాంకు కో-ఆర్డినేటర్లతో సమావేశం నిర్వహించారు. ఎల్ డీఎం శ్రామిక్, డిఆర్డిఓ,ఇన్చార్జి ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శేఖర్ రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఖాజా నసీరుద్దీన్, మైనార్టీ సంక్షేమ అధికారి విజయేందర్ రెడ్డి, వివిధ బ్యాంకు కో-ఆర్డినేటర్లు హాజరైన ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నదని, ఇందుకుగాను ప్రతి దశలో ఒక సమయాన్ని నిర్దేశించి ఆ సమయంలోగా అనుకున్న లక్ష్యాలను పూర్తి చేసేందుకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బ్యాంకర్లు, సంబంధిత శాఖల అధికారులు పనిచేయాల్సిందని, ఇప్పటివరకు ఈ పథకం కింద వచ్చిన 73,464 దరఖాస్తులలో బ్యాంకులకు పంపించిన 73,200 దరఖాస్తులను సిబిల్ అర్హతను పరిశీలించి సంబంధిత ఎంపీడీవోలకు వెంటనే ఇవ్వాలని తెలిపారు. బ్యాంకర్లు, బ్యాంక్ మేనేజర్లు అన్ని దరఖాస్తుల సిబిల్ అర్హతను పరిశీలించి ఎంపీడీవోలకు పంపించాలని, ఎంపీడీవోలు వారి స్థాయిలో అన్ని అర్హతలు పరిశీలించి ఈనెల 25 లోగా జాబితాను తయారు చేయాలని ఆదేశించారు. కాగా ఇప్పటివరకు బ్యాంకర్లు 11వేల దరఖాస్తుల సిబిల్ అర్హతను పరిశీలించి తిరిగి ఎంపిడిఓలకు అందజేయడమే కాకుండా, 6500 దరఖాస్తులను అప్డేట్ చేసినట్లు జిల్లా లీడ్ బ్యాంక్ అధికారి శ్రామిక్ జిల్లా కలెక్టర్ కు తెలిపారు. తక్కినవి వెంటనే పరిశీలించి ఎంపీడీవోలకు అందజేస్తామని తెలిపారు. రాజీవ్ యువ వికాస పథకం దరఖాస్తుల సిబిల్ అర్హత ప్రక్రియ మంగళవారం నాటికి 60 శాతం పురోగతి సాధించాలని కలెక్టర్ అన్నారు. దరఖాస్తుల సిబిల్ అర్హత పరిశీలనలో బ్యాంకర్లు జాప్యం చేసినట్లయితే సమస్యను ఫైనాన్స్ సెక్రటరీ దృష్టికి తీసుకెళ్తామని కలెక్టర్ హెచ్చరించారు. అలాగే లబ్ధిదారులకు సంబంధించి పథకం సబ్సిడీ, రుణాన్ని మంజూరు చేసేందుకు గాను వెంటనే ఏలాంటి లావాదేవీలు లేని బ్యాంకు ఖాతాను ప్రారంభించాలన్నారు.



# రసాయన ఎరువుల వాడకం తగ్గించాలి:

**వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్తలు డాక్టర్ వి.శ్రీధర్,**

**-రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు**



**నిడమానూరు,మే 19(ప్రజాజ్యోతి) :** రైతులు పంట సాగులో రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలని వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్తలు డాక్టర్ వి.శ్రీధర్, డాక్టర్ ఎన్.లింగయ్యలు సూచించారు. సోమవారం నిడమనూరులో రైతులకుసాగు పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూరియాను సిఫారసు చేసిన మోతాదులోనే వినియోగించాలని ఎక్కువ వాడితే పంట రోగాల బారినపడుతుందని తెలిపారు. వరితో పాటు ప్రత్యామ్నాయ పంటలపై రైతులు దృష్టి సారించాలని అలాగే విత్తనాలు ఎరువులు కొనుగోలు చేసిన రసీదు తప్పకుండా భద్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, నిడమానూరు పిఏసిఎస్ చైర్మన్ విరిగినేని అంజయ్య ,ఏడీఏ సరితా,విత్తన అభివృద్ధి సంస్థ అధికారి టి.రాంబాబు,బొల్లం బాలయ్య, వ్యవసాయ విస్తరణ అధికారి విజయ్ చందర్, అశోక్, పంచాయతీ కార్యదర్శి నర్సింహా చారి,ఉప సర్పంచ్ దాసు,గ్రామ పెద్దలు కుంభం సతీష్ తదితరులు, పాల్గొన్నారు.

# గురుకుల విద్యార్థులకు వృత్తి నైపుణ్య శిక్షణ

**మల్లేపల్లి,మే 19 (ప్రజా జ్యోతి:** కొండమల్లెపల్లి సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయంలో చదివి,ఉపాధి లేని వారు ఇన్ఫోసిస్ సౌజన్యంతో నిర్వహించే వృత్తి నైపుణ్య శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కొండమల్లేపల్లి సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ శౌరీలు సూచించారు .2017-2020 మధ్య చదివిన19-25 ఏళ్ల వయసు కలిగిన గురుకుల పూర్వ విద్యార్థులకు రాష్ట్ర సంక్షేమ గురుకుల సొసైటీ ఆధ్వర్యంలో వృత్తి శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల వారు కొండమల్లెపల్లిలోని కళాశాలలో మూడు రోజుల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్యకు ఘన నివాళులు



**మునగాల మే 19 (ప్రజా జ్యోతి):-** దక్షిణ భారత కమ్యూనిస్టు పార్టీ నాయకుడు, స్వాతంత్ర్య సమర యోధుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40 వ వర్ధంతి వేడుకలను మండల కేంద్రంలో పుచ్చలపల్లి సుందరయ్య భవనం లో సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల సిపిఎం పార్టీ కార్యదర్శి బుర్రి శ్రీరాములు హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజం రాజు దోపిడీ, భూస్వాముల వెట్టిచాకిరి వ్యవస్థను ఎదిరించి దున్నేవాడికి భూమి అనే నినాదంతో రైతులను సమీకరించారాని అన్నారు. రజాకార్లకు ఎదురొడ్డి,బడుగు బలహీన వర్గాలకు అయన గొంతుక అయ్యరాని అన్నారు. సుందరయ్య జీవితం పేదల కోసం,సమాజ సమానత్వం కోసం అంకితమైనారు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జూలకంటి విజయలక్ష్మి, బచ్చలికూర స్వరాజ్యం, సైదా, జిల్లా నాయకులు దేవరం వెంకటరెడ్డి,మండల కమిటీ సభ్యులు చందా చంద్రయ్య, వెంకటాద్రి, వినోద్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి జోరుగా చేరికలు.



**మునగాల మే 19 (ప్రజా జ్యోతి):** –తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసే అభివృద్ధిని చూసి ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలకు ఆకర్షితులై విఆర్ఎస్ మరియు ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో జోరుగా చేరికలు జరుగుతున్నాయని మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి తెలిపారు. కొద్ది రోజుల క్రితం జగన్నాధపురం గ్రామం నుండి టిఆర్ఎస్ మరియు ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీ చేరడంతో పాటు నేడు మునగాల మండల కేంద్రానికి చెందిన హరిజనవాడకు చెందిన లంజపల్లి సురేష్ బి ఆర్ ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జాయిన్ కావడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిరు పేదలకు అండగా ఉంటుందని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా చూస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కొమ్ము ఈదారావు ,సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు చింతకాయల నాగరాజు ,లంజపల్లి శ్రీను, పంది జాను, అంజిబాబు, ఎల్. వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అటవీ భూమిలో అక్రమ కల్టివేట్

## వాహనాన్ని సీజ్ చేసిన అటవీ శాఖ అధికారులు




**మఠంపల్లి మే 19 ప్రజా జ్యోతి** మఠంపల్లి మండలం గుర్రంపోడు గ్రామపంచాయతీ పరిధిలోని ఆరిఫ్ బ్లాక్ లో ఓ వ్యక్తి టాటా హిటాచి వెహికల్ తో అటవీ భూమిని అక్రమంగా సేద్యం చేస్తున్నాడని పక్కాసమాచారంతో ఘటన స్థలానికి చేరుకున్న అటవీ శాఖ సిబ్బంది వాహనాన్ని అదుపులోకి తీసుకున్నారు. డిఎఫ్ఓ సతీష్ కుమార్ ఆదేశాలతో వాహనాన్ని సీజ్ చేసిన హుజూర్ నగర్ రేంజర్ ఆనంద్ రెడ్డి స్థానిక ఇండస్ట్రియల్ నాగార్జున సిమెంట్ ఫ్యాక్టరీలో సీజ్ చేసిన వాహనాన్ని ఉంచినట్లు డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ మహేష్ వెల్లడించారు. ఎవరైనా అటవీ భూముల ఆక్రమణలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని అటవీశాఖ అధికారులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ గోవర్ధన్, బీట్ ఆఫీసర్ నరసింహ, ప్రదీప్ రెడ్డి, అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# మంచు చక్రయ హత్య కేసులో ఇద్దరిపై పిడి యాక్ట్ నమోదు

**-సీఐ నరసింహారావు**




**తుంగతుర్తి, మే 19,(ప్రజా జ్యోతి):** నూతనకల్ మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో మార్చ్ 17 న హత్యకు గురైన మేంచు చక్రయ హత్య కేసులో 1కనుకటి వెంకన్న పై, 2 కనకటి శ్రవణ్ కుమార్ పై పీడీ యాక్ట్ నమోదు చేసి చంచల్ గూడ జైలుకు తరలించినట్లు తుంగతుర్తి సీఐ నరసింహారావు తెలిపారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు. మేంచు చక్రయ్య హత్య కేసు కు సంబంధించి నిందితులను సూర్యాపేట సబ్ జైలు నుంచి రిమాండ్ లో ఉన్న ఇద్దరినీ పిడి యాక్ట్ నమోదు చేసి చంచల్ గూడ జైలుకు తరలించడం జరిగిందని అన్నారు. గతంలో కనకటి వెంకన్న పై 11 క్రిమినల్ కేసులు కనకటి శ్రవణ్ పై 7 క్రిమినల్ కేసులు ఉన్నాయని మళ్లీ ఇలాంటి నేరాలకు పాల్పడద్దనే ఉద్దేశంతోనే వీరిపై పిడి యాక్ట్ నమోదు చేసినట్లు తెలిపారు.

# ఘనంగా తిరంగా ర్యాలీ

**చిట్యాల 18(ప్రజా జ్యోతి** చిట్యాల పట్టణ కేంద్రంలో సోమవారం టీయూడబ్ల్యూజే (ఐజేయు) మండల కమిటీ ఆధ్వర్యంలో "తిరంగా ర్యాలీ" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నార్కట్పల్లి సిఐ కె నాగరాజు హాజరై పహేల్గాం దాడి అనంతరం భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ పోరులో అమరుడైన వీర జవాన్ మురళి నాయక్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం తిరంగా ర్యాలీ కార్యక్రమాన్ని జండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, యువజన సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు హాజరై తమ సంఘీభావాన్ని తెలియజేశారు. జై భారత్–జై జవాన్ నినాదాలు చేసుకుంటూ ప్రతి ఒక్కరిలో జాతీయ భావాన్ని పెంపొందించేలా ముందుకు సాగింది.. ఈ సందర్భంగా సిఐ నాగరాజు మాట్లాడుతూ దేశ రక్షణలో ఆర్మీ చూపిన తెగువ అభినందనీయమని ప్రతి ఒక్కరు ఒక సైనికుడిలా మారి దేశ సమగ్రతను, సమైక్యతను కాపాడేలా జాతీయ భావాన్ని చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (ఐజేయు)




జిల్లా ఉపాధ్యక్షుడు ఏళ్ల బయన్న జిల్లా సహాయ కార్యదర్శి పెద్ది నరేందర్, మండల అధ్యక్షుడు మెండే వెంకన్న, ప్రధాన కార్యదర్శి పోకల కరుణాకర్, కోశాధికారి చెరుపల్లి శ్రీను, మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ కాట%శీ% వెంకటేశం, నాయకులు పోకల దేవదాస్, జిట్టా నగేష్, జడల ఆది మల్లయ్య, కనకదుర్గ ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు, మాస శ్రీనివాస్, ఎస్కే షరీఫ్, గ్యార మారయ్య, జడల చిన్న మల్లయ్య, పందిరి శ్రీనివాస్ పొన్నం లక్ష్మయ్య ఆగు అశోక్, తెరటిపల్లి హనుమంతు, వనమా వెంకటేశ్వర్లు, గ్యార శేఖర్ తదితరులు పాల్గొన్నారు..

# టియుడబ్ల్యూజే-143 మండల నూతన కమిటీ ఎన్నిక

## -జిల్లా అధ్యక్షునికి ఘన సన్మానం



**నాంపల్లి, మే,19(ప్రజాజ్యోతి):** నల్లగొండ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన నాంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, టి యు డబ్ల్యూ జే – 143 జిల్లా కార్యదర్శి గాలెంక గురుపాదంను నాంపల్లి ప్రెస్ క్లబ్ కార్యాలయంలో స్థానిక పాత్రికేయులు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. టీయూడబ్ల్యూజే – 143 నాంపల్లి మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. టీయూడబ్ల్యూజే – 143 నల్లగొండ జిల్లా అధ్యక్షులు గుండగోని జయశంకర్ గౌడ్ ఆదేశాల మేరకు మునుగోడు నియోజకవర్గంలోని మండల టీయూడబ్ల్యూజే – 143 కమిటీని జిల్లా యూనియన్ కార్యదర్శి, నల్లగొండ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గాలెంక గురుపాదం, టీయూడబ్ల్యూజే –143 మునుగోడు నియోజకవర్గ ఉపాధ్యక్షులు కామిశెట్టి యాదయ్య సారధ్యంలో టియుడబ్ల్యూజే 143 మండల కమిటీకి అధ్యక్షునిగా గడ్డం వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా గాలెంక విజయ్ కుమార్, గౌరవ అధ్యక్షులుగా కోట అ-యోధ్య, ప్రధాన కార్యదర్శిగా కర్నాటి భక్తతుకారం, సంయుక్త కార్యదర్శిగా నేరెళ్ల సైదయ్య, కార్యదర్శిగా జి లింగస్వామి, ప్రచార కార్యదర్శిగా సైదన్న, కోశాధికారిగా కోరే వెంకటేష్, మరో ఆరుగురు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనట్లు టి యు డబ్ల్యూ జే –143 జిల్లా కార్యదర్శి గాలెంక గురుపాదం ఒక ప్రకటనలో తెలిపారు. మండల నూతన కార్యవర్గాన్ని ఆయన అభినందించారు. నాంపల్లి మండల నూతన కార్యవర్గం, అధ్యక్ష, కార్యదర్శులు, జిల్లా అధ్యక్షులు గుండగోని జయశంకర్ కు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# అస్తవ్యస్తంగా ధాన్యం కొనుగోలు: చిరుమర్తి లింగయ్య

**-రైతులకు పంట నష్టపరిహారం అందించాలి**

**-ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం**

**చిట్యాల మే 19 (ప్రజా జ్యోతి)** నల్లగొండ జిల్లాలో రైతుల ధాన్యం కొనుగోలు అస్తవ్యస్తంగా మారి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. చిట్యాలలో సోమవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూకొన్ని కొనుగోలు కేంద్రాలలో గత 20 రోజులుగా ధాన్యమును కొనుగోలు చేయటం లేదని, కొనుగోలు చేసిన ధాన్యంకు కోర్రిలు పెడుతూ రైస్ మిల్లర్స్ దోపిడికి పాల్పడుతున్నారన్నారు. భూ భారతి, ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక కార్యక్రమాలలో అధికారులు బీజీగా ఉండి ధాన్యం కొనుగోలులో రైతులకు ఎదురవుతున్న ఇబ్బందులను పట్టించుకోవటం లేదని ఆయన అరోపించారు. నిజమైన రైతులు తీసుకువచ్చిన సన్న ధాన్యం కొనుగోలు చేసిన ధాన్యంకు బోనస్ ను ఇవ్వకుండా. కాంగ్రెస్ నేతలు ప్రక్క రాష్ట్రాల నుండి సన్నదాన్యం తెచ్చి బోనస్ కోసం ఇక్కడి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో విక్రయిస్తు అక్రమార్జనకు పాల్పడుతున్నారని ఆయన అన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన రైతులకు పంట నష్ట పరిహారం అందించాలని ఆయన



డిమాండ్ చేశారు. నియోజకవర్గాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించటం లేదని, ఇచ్చిన హామీలను అమలు చేయటంలో అధికార పార్టీ విఫలమయ్యారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ పార్టీ చిట్యాల మండల అధ్యక్షుడు అవుల అయిలయ్య, జిల్లా నాయకుడు కొలను వెంకటేష్ గౌడ్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ రుద్రారపు బిక్షం, మాజీ సర్పంచ్ సుంకరి యాదగిరిగౌడ్, మాజీ ఉపసర్పంచ్ బాతరాజు రవీంధర్, జిట్ట శేఖర్ పాల్గొన్నారు.

# శ్రీ మహాలింగేశ్వర స్వామి కళ్యాణోత్సవం

**చిట్యాల మే 19 (ప్రజా జ్యోతి)** చిట్యాల మున్సిపాలిటిలోని శివనేనిగూడెం (ఒకటవ వార్డు)లోని శ్రీమహాలింగేశ్వర స్వామి వార్షికోత్సవాలలో భాగంగా సోమవారం కల్యాణోత్సవంను నిర్వహించారు. ఈ సందర్భంగా పార్వతి, పరమేశ్వర స్వామి విగ్రహాలకు రంగరంగ వైభవంగా కల్యాణోత్సవంను అర్చకులు నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న భక్తులు తలంబ్రాలను సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ పూజ కార్యక్రమాలలో పాల్గొన్న భక్తులకు అన్న ప్రసాదాన్ని నిర్వహాకులు ఏర్పాటు చేశారు. ఈ కల్యాణోత్సవాలలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి సహకరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్ రెడ్డి , డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జడల చినమల్లయ్య. ఏఎంసీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, ఆలయ కమిటీ సభ్యులు దాదే విఠల్, మల్లేబోయిన మల్లేష్, గంగాపురం లింగస్వామి. రెముడాల నర్సింహ్మా, చొప్పరి లింగస్వామి. దాదే ఉపేందర్ రెడ్డి, రెముదాల ఉపేందర్, నోముల నరేందర్ పాల్గొన్నారు.

